www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

గురువారం 04, జూన్ 2024 పేజీలు : 5






## ప్రాదేశిక ఎన్నికలపై అనిశ్చితి

పరిషత్‌లలో 'ప్రత్యేక' పాలన

స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం నుంచి కొరబడిన స్పష్టత..

నేడు, రేపటితో ముగియనున్న ఎంపీటీసీ ,ఎంపీపీ , జడ్పీటీసీల పదవీకాలం

నేడు, రేపటితో స్థానిక ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగియనుంది. అయితే ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకపోవడంతో జిల్లా పరిషత్‌తోపాటు మండల పరిషత్‌లోనూ ప్రత్యేక పాలన కొనసాగనుంది. సర్పంచుల పదవి కాలం ఇప్పటికే ముగించింది. వారి పాలన కాలాన్ని పొడిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించింది.అయితే ఎంపీపీ ఎంపీటీసీ జడ్పీటీసీ లను వారిని కొనసాగిస్తారా? లేక ప్రత్యేక అధికారుల కే బాధ్యతలు అప్పగిస్తారా అనే పై అంతట చర్చ సాగుతుండగా ౹ తమ పాలన కాలాన్ని పొడిగించాలని ఎంపీటీసీ. జెడ్పిటిసి సభ్యుల నుంచి డిమాండ్ వినిపిస్తుంది. గ్రామపంచాయతీల మాదిరిగా జిల్లా. మండల. పరిషత్తులు కూడా త్వరలోనే ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళనున్నాయి. ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం అసాధ్యం. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికల నిర్వహణకు సమయం పట్టే అవకాశముంది. దీంతో గ్రామపంచాయతీల మాదిరిగానే మండల. జిల్లా పరిషత్ లో, మండల.పరిషత్. లోను ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది.



2లో..

● రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్ (అక్షరం న్యూస్ )

## విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

- యన్.టీ.ఏ నీ రద్దు చేయాలి
- నీట్ పేపర్ లీకేజిపై,మోడీ మొండి వైఖరి విడనాడి
- నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి
- మోడీ, స్పందించకపోతే దేశాన్ని స్తంభింపచేస్తాం
- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జులై 4న దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్

2లో..




**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** నీట్ పేపర్ లీకేజిపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, భాద్యులను కఠినంగా శిక్షించాలని భాధ్యత వహిస్తూ యన్.టీ.ఏ సంస్థను తక్షణమే రద్దు చేసి నైతికంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, లేకపోతే దేశాన్ని స్తంభింప చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ,

మిగతా2 లో..

## సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లండి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

2లో..




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను వివిధ సందర్భలలో సీజ్ చేయబడిన వాహనాలను వాహన యజమానులు 6 నెలలలోపు సరైన పత్రాలు చూపెట్టి వాహనాలను తీసుకు వెళ్ళవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు, గుర్తు తెలియని వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు తరలించినట్లు తెలిపారు.



## మియాపూర్‌లో గ్యాంగ్ రేప్‌కు యత్నం!

**యువతిని కారులో తిప్పుతూ యువకుల చిత్రహింసలు..**

**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ ప్రతినిధి:** మియాపూర్‌లో ఓ యువతిపై జరిగిన సామూహిక అత్యాచారయత్నం ఘటన వెలుగులోకి వచ్చింది. మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా?.. దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మియాపూర్ లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు

మిగతా2 లో..

## రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ..

**చిగురుమామిడి లో మహాజన సభ విజయవంతం**



**కరీంనగర్/చిగురుమామిడి /అక్షరం న్యూస్:** చిగురుమామిడి మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారం సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జిల్లా సహకార అధికారి సీనియర్ ఇన్స్పెక్టర్ నిర్మల పర్యవేక్షణలో రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రైతుల నుండి అభిప్రాయాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. గతంలో ఇచ్చిన రైతుబంధు వలన సన్న చిన్న కారు రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని పెద్ద రైతులే

మిగతా2 లో..

# ప్రాదేశిక ఎన్నికలపై అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి ఇంకా దీనిపై ఎలాంటి ప్రకటన రాసినప్పటికీ. ప్రత్యేకం అనేవార్యం కానుందని ఆదేశాల తో అధికారులు అదే దశగా కసరత్తు చేస్తున్నారు. 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగింపు ముందే రెండు నెలల ముందే అంటే మే 15 ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. కానీ%-%ఈసారి గడువు సమీపిస్తున్న%-%ఇప్పటివరకు కసరత్తు ప్రారంభం కాలేదు

**మొదలుకాని కసరత్తు..**

జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వేషన్లు, ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ బూత్‌ల ఎంపిక, అధికారులకు శిక్షణ వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పటి వరకు ఈ ప్రక్రియలేవి ప్రారం భం కాలేదు. ఒక వేళ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమి షన్ ఆదేశించినా పనులన్నీ చక్కబెట్టాలంటే కనీసం మూడు నెలలైనా పట్టే అవకాశం ఉన్నట్టు పంచాయతీరాజ్‌శాఖ అధికా రులు పేర్కొంటున్నారు. అంటే గడువులోపు ఎన్నికలు జరగ డం అసాధ్యంగా కనిపిస్తోంది

**అధికారుల కసరత్తు..**




ప్రత్యేక అధికారుల పాలన అనేవార్యం కానుండడంతో. ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రానప్పటికీ. జిల్లా యంత్రాంగం ఆదర్శగా ముందుగానే కసరత్తు ప్రారంభించింది. జిల్లా పరిషత్తులకు ఆయే జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంకా మండల పరిషత్ కు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు ఏదో ఒక శాఖ జిల్లా స్థాయి అధికారి మండల ప్రత్యేక అధికారిగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలను. పర్యవేక్షిస్తున్నారు. దీంతో వారిని మండల పరిషత్తులకు ప్రత్యేక అధికారికంగా నియమిస్తారా? లేక మరో జిల్లా స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగిస్తారా? అనేది త్వరలోనే తేలనుంది.

**పట్టు కోసం హస్తం పార్టీ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జెడ్పిటిసిలు 12.మండల ఎంపీటీసీలు 123 ఉన్నారు. వీరి పదవి కాలం పదవులను కొనసాగిస్తారా అనే అంశం కొందరిలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. మరి స్థానిక సంస్థల ఎన్నికల వరస క్రమంలో రానున్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పథకాలు అమలు సర్కార్ అభిరుచి అడుగులు వేస్తుంది. కానీ కాంగ్రెస్ నేతలు. ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు

**పదేళ్లపాటు రిజర్వేషన్లు**

బీసీ జన గణన చేపట్టి ఆ తర్వాత గ్రామపంచాయతీ ప్రాదేశిక రిజర్వేషన్లు ఖరారు చేశాక ఎన్నికలకు వెళ్లాలని ఒక వైపు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. గత ఎన్నికలు జరిగినప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లు పదేళ్లపాటు కొనసాగాలని.. అప్పటి ప్రభుత్వం చట్టం రూపొందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో చూడాలి...! స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలుపై ఆచి తూచి అడుగులు వేస్తుంది.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయి. ఎన్ ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ , పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బసుద్దీన్, పివైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద సురేష్ పివైఎల్ జిల్లా కార్యదర్శి రమేష్ లుహెచ్చరించారు. స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. నీట్ పేపర్ లీకేజికి కారణమైన యన్.టీ.ఏ సంస్థను తక్షణమే రద్దు చేసి, సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని,నైతికంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, అన్నారు దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజిపై విద్యార్దులు,తల్లితండ్రులు ఆందోళనలు చేస్తుంటే కనీసం దేశ ప్రధాని బీజేపీ నాయకత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు , బీజేపీ అధికారంలోకి ఉన్న బీహార్, గుజరాత్ హర్యానా తదితర రాష్ట్రాలల్లో పేపర్ లీకేజి అయిందని ఈ లీకేజిలో బీజేపీ నేతల ప్రమేయం ఉందని వారు ప్రశ్నించారు వెంటనే .పేపర్ లీకేజిపై మోడీ,బీజేపీ స్పందించకపోగా సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణకు ప్రధాని మోడీ ఎందుకు ఆదేశించడం లేదని వారు అన్నారు . నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి-ఎన్ఎటి %ఖ+జ-చీజు% పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి తల్లిదండ్రులు ప్రజలు ఈ బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఏఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మధు మాగం లోకేష్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ , డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్, పివైఐ జిల్లా అధ్యక్షులు ఉమాశంకర్. వివిధ సంఘాల నాయకులు నాగులు మేర ,శివ నాయక్ ,చందులాల్, ప్రతాప్ రాకేష్ రోహిత్ అయ్యప్ప ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయం



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ జులై 03/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పై నేరుగా రైతుల అభిప్రాయ సేకరణ కోరడంతో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు సమక్షంలో మహబూబాబాద్ జిల్లా లోని ఏజెన్సీ ప్రాంతంలోని కొత్తగూడ,గంగారం మండలాల రైతుల అభిప్రాయ సేకరణ కోసం మండలంలోని పోగుళ్లపల్లి రైతు వేదికలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా ప్రతి రైతుకు కొంత హద్దు అనేది విధించి రైతు భరోసా అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.దే విధంగా 10 ఎకరాల వ్యవసాయం సాగుచేసే ప్రతి రైతుకు రైతు భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మండల అధికారి జక్కుల ఉదయ్,సహకార సంఘం చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు సుంకరబోయిన మొగిలి,చల్ల నారాయణరెడ్డి,కొమురెల్లి,ఏఈఓ లు రాజు యశ్వంత్,సహకార సంఘం సీఈఓ వెంకన్న రెండు మండలాల రైతులు పాల్గొన్నారు.

## దమ్మపేట విద్యార్థినికి ఐఐటి ర్యాంక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జులై 3 / అక్షరం న్యూస్ :** దమ్మపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 9.8 మార్కులు సాధించి బాసర ఐఐటి సీటు సాధించిన దమ్మపేటకు చెందిన,గుమ్మడి శ్రీకాంత్, శ్రీదేవి దంపతులముద్దుల తనయ షారోన్ సోఫియాను జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం టి ఉషారాణి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏం మాట్లాడుతూ రాబోవు కాలంలో ఈ హై స్కూల్ నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన ర్యాంకులు సాధించి దమ్మపేట స్కూలుకు పేరు తేవాలని, వారి తల్లిదండ్రులు, మరియు ఉపాధ్యాయులు సంతోషిస్తారని ఆమెతెలియజేశారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కోటేశ్వరి..



**ఖమ్మం/తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కొలిపాక కోటేశ్వరి బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన కోటేశ్వరి పదో తరగతిలో 9.7 జిపిఏ మార్పులు సాధించి మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అంతేకాకుండా బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు, ఆ విద్యార్థిని అభినందించారు.

## పెద్ద శంకరంపేటలో విస్తృతంగా వాహనాల తనిఖీ

**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట, జులై 03(అక్షరం న్యూస్):** మెదక్ .ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు కొత్త చట్టాల అమల్లో భాగంగా మంగళవారం నాడు అల్లాదుర్గ్ సీ.ఐ. రేణుక రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీల కార్యక్రమం చేపట్టారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాటికి అదేవిధంగా లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని వాటిని తనిఖీ చేయడం జరిగింది. వారికి కౌన్సిలింగ్ తో పాటు పలు జాగ్రత్తలు చెప్పారు. నెంబర్ ప్లేట్ లేని వెహికల్ కు జరిమానా విధించడం జరుగుతుందని, వాహనదారులకు కౌన్సిలింగ్ తో పాటు సైబర్ నేరాలు పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్ ఏ.ఎస్.ఐ. సునీత తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలకు రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**- ఉద్యానవన తల్లాడ మండల అధికారి నగేష్**

**ఖమ్మం/తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని రైతులు ఉద్యానవన పంటల రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అధికారి నగేష్ సూచించారు. పామ్‌ఆయిల్ పథకం 2024-25 లో భాగంగా రైతులకు మొక్కలను రాయితీ పై అందించడం తో పాటు డ్రిప్ ఇరిగేషన్, 4 సంవత్సరాలు మొక్కల నిర్వహణకు రాయితీలు అందించడం జరుగుతుందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పథకం 2024-25 లో భాగంగా ఆయిల్ పామ్,పండ్ల తోటలు, మిరప, ఇతర ఉద్యాన వ్యవసాయ పంటలకు ఎస్సీ ఎస్టీలకు లకు 100% , బిసి చిన్న సన్నకారు, ఓసి రైతులకు 90% ,ఇతర రైతులకు 80% రాయితీ లపై డ్రిప్ ఇరిగేషన్., స్పింక్లర్ ఎవరికైనా 75% రాయితీ పై ఇవ్వడం జరుగుతుందన్నారు. సమగ్ర ఉద్యాన మిషన్ లో భాగంగా పండ్ల తోటలు ,మల్చింగ్ ,ఫాం పాండ్ లకు సంబంధించి రాయితీలు కలవు. ఇతర సమాచారం కొరకు ఉద్యాన అధికారి 8977714113 సంప్రదించాలని కోరారు.

## రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ..

(మొదటి పేజీ తరువాయి)

బాగుపడ్డారని... సన్న చిన్న కారు రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచాలన్నారు. మరికొందరు రైతులు గతంలో గుట్టలు, వెంచర్లు, వ్యవసాయేతర భూములకు రైతుబంధు ఇచ్చారని... ఈ ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసాలలో వారికి అవకాశం కల్పించవద్దన్నారు. అలాగే కొందరు రైతులు 10 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... రైతుల నుండి సేకరించిన అభిప్రాయాలను పై అధికారులకు తెలుపుతామన్నారు. సాగు చేసే రైతులకు రైతు భరోసా వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, చిట్ట మల్ల శ్రీనివాస్, ముద్ర కోలా రాజయ్య, కూతురు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం జిల్లా వ్యాప్తంగా 55 వాహనాలు ఆటోలు 9, కార్లు 02, సుమో 01, బైకులు 43 వాహనాలు ఉన్నాయని తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో సరైన ధృవ పత్రాలను చూపించి తిరిగి తీసుకోవచ్చుని, ఒకవేళ వాహన యజమానులు లేనియెడల వారి కుటుంబ సభ్యులు సరైన పత్రాలు చూపెట్టి తీసుకవేళ్ళవచ్చుని, లేని యెడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నెలల తరువాత వాహనాలను వేలం వేయడం జరుగుతుందని అన్నారు. వాహన యజమానులు సంబంధిత పత్రాలతో ఈ రోజు నుండి ఆరు నెలల లోపు తాడూర్ నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మోటార్ వెహిల్ సెక్షన్ నందు సంప్రదించాలని అన్నారు.

## మియాపూర్‌లో గ్యాంగ్ రేప్‌కు యత్నం!

(మొదటి పేజీ తరువాయి)

అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే ఓ యువతిని కారులో తిప్పుతూ ఆమెపై అత్యాచారం చేసేందుకు ఇద్దరు యువకులు ప్రయత్నించారు. మియాపూర్? పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు అయిన యువతి రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేస్తుండగా.. అదే కంపెనీకి చెందిన ఇద్దరు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచారం చేయబోయారు. బాధిత యువతి ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేస్తోంది. సేల్స్ ట్రైనీగా ఆ కంపెనీలో యువతి పని చేస్తోంది. అయితే, అదే సంస్థలో సేల్స్ విభాగంలో పని చేస్తున్న ఇద్దరు యువకులు సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి మాయమాటలు చెప్పి బయటకు తీసుకెళ్లినట్లుగా ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారని సైట్‌కు వెళ్లిన తనపై ఇద్దరూ కలిసి అత్యాచారానికి యత్నించారని ఆమె వాపోయారు. ఎట్టకేలకు వారి నుంచి తప్పించుకొని తాను పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేయగా, ఉప్పల్ పోలీసులు ఆ కేసును మియాపూర్ స్టేషన్ పరిధిలోకి బదిలీ చేశారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకోగా నిందితులు ఇద్దర్నీ అరెస్టు చేశారు. యువతికి పోలీసులు వైద్య పరీక్షలు చేయించారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి బదిలీ..

**- కొత్త గా సీఐగా కస్పరాజు కృష్ణ**




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 3 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల టౌన్ సిఐ గా కస్పారాజు కృష్ణ, సిరిసిల్ల రూరల్ సిఐగా మొగిలి ని నియమిస్తూ మల్టీ జోన్-1 ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల టౌన్ సిఐ గా పనిచేసిన రఘుపతిని, సిరిసిల్ల రూరల్ సిఐగా పనిచేసిన సదన్ కుమార్ లను ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు.

## బాసర ఐఐటీకి ఎంపికైన కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు




**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జులై 03 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు బాసర ఐఐటీ కి ఎంపికైనారు. ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసిన డి శివలాస్య,పి ప్రహర్షయను సౌజన్య, జి శశాంక్,యం జస్వంత్,యం గీతిక,జి శివాని,బాసర లోని ఐఐటీ కి ఎంపిక అయినారు. ఈ సందర్భంగా ఏడుగురి విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకి విద్యని భోదించిన ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, వారికీ తల్లిదండ్రులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి జులై 3 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అనంతరం కార్పొరేటర్ ని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు. పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని బస్తీలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటికే దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన బస్తీలలో అధునాతన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, అఫ్జల్, సయ్యద్ నయీమ్, గోపాల్ యాదవ్, షఫీక్ అహ్మద్, రాజన్, వెంకటేష్, ప్రసాద్, నరేష్, ముకేష్ సింగ్, వేణు, నారాయణ, రామి రెడ్డి, నర్సింగ్ రావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, నీరజ రాణి, రెడ్డి, సింగ్, రామ్, సత్తర్, రమేష్, కశిం, నదీమ్ పాల్గొన్నారు.

# ఆర్జీలకు ఆరు నెలల కాల పరిమితి

**- సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ ఆర్జీలు పెండింగ్**
**-సంవత్సరం దాటిన సీఎం ఆఫీసుకు పంపని క్యాంప్ నిర్వాకులు**
**-నష్టపోయిన లబ్ధిదారులు**




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 3 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీసులో గత సంవత్సరం జూలై నుండి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్జీ పెట్టుకున్న లబ్ధిదారులు సీఎం ఆఫీసు కు పంపకుండా నిర్లక్ష్యం చేశారని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం 2023 జూలైలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అర్జీలు పెట్టుకున్నామని ఇంతవరకు సీఎం ఆఫీస్ కు ఆర్జీలు పంపకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అర్జీలు పెట్టుకోవాలంటే హాస్పిటల్లో ట్రీట్మెంట్ అయిన నుండి ఆరు నెలల కాల పరిమితి ఉంటుందని అన్నారు. సంవత్సరము గడిచిన సీఎం ఆఫీస్ పంపకుండా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని కొన్ని వందల మందికి ఆర్జీలు వాపాస్ ఇచ్చారని మండిపడ్డారు. అనేకమంది కూలి పని చేసే నిరుపేద కుటుంబాలు రిలీఫ్ ఫండ్ చెక్కులు వస్తాయని ఎదురు చూశారని మళ్లీ ఆర్జీలు పెట్టుకుందామంటే కాల పరిమితి అయిపోయిందని అన్నారు. ఇందుకు నిరసనగా చేతకాని కేటీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరి బాధను అర్థం చేసుకొని వెసలు బాటు కల్పించి రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ రెడ్యా నాయక్, కుడిక్యాల రవి, వేముల రవి, గుండ్లపల్లి గౌతమ్, చిన్నమనేని కమలాకర్ రావు, జిక్కాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ చొప్పదండి నూతన నగర కార్యవర్గం ఎన్నిక



**చొప్పదండి /కరీంనగర్,జూలై 03 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి ఏబీవీపీ నగర కార్యవర్గం ఎన్నుకున్నారు. నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విభాగ కన్వీనర్ అజయ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించిందని, పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం విభాగ్ కన్వీనర్ అజయ్ చొప్పదండి నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. చొప్పదండి నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ని నియమించారు ఉపాధ్యక్షులుగా బినవేని అజయ్, సాయి కిరణ్, సిద్ధార్థ, మల్లికార్జున్, పిట్టల శ్రీనివాస్, ఖైఫ్ సంయుక్త కార్యదర్శిగా పిట్టల ఆదర్శ్, బండారి సాయిరాం, ప్రభాకర్, విష్ణు, హైట్ల రాహుల్, జప్ప కుమార్ హాస్టల్స్ ఇన్చార్జిగా అభినయ్, సాయి సోషల్ మీడియా ఇంచార్జ్ గా శ్రీహరి, మహేష్ కార్యవర్గ సభ్యులు గా సంజయ్, అభినయ్, శ్రీశాంత్, శ్రవణ్, రాహుల్, లక్ష్మీ ప్రసాద్, నవదీప్, క్రిష్, రాకేష్, బిరేందర్ నియమితులయ్యారు. అనంతరం నగర కార్యదర్శి బీమానతి వరుణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసల విష్ణుజిల్లా ఎస్ఎఫ్ కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో పదవి విరమణ సహజం






**- జిల్లా విద్యాధికారి రాము**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 3 :** నిబద్ధతతో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని డీఈఓ రాము అన్నారు. బుధవారం మండలంలోని మండెలగూడెం జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు దండెబోయిన వృకోధర్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం అన్నారు. వృకోదర్ కు విద్యకు సంబంధించి ఏ పని అప్పగించిన వందశాతం పూర్తి చేశారని కొనియాడారు. విద్యార్థులు అన్ని విషయాలపైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయ దంపతులను సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమం మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి, గజిటెడ్ హెచ్ఎం భారత రవీందర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నీలార కిష్టయ్య, ఉపాధ్యాయులు రామ్మోహన్, అనిల్, కుర్రముల యాదగిరి, విజయలక్ష్మి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాలకు ఆర్టీసీ సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం

**- ప్రజల ప్రభుత్వం -కాంగ్రెస్ ప్రభుత్వం...**
**- మహబూబాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం...**




**మహబూబాబాద్/కేసముద్రం/జులై 3/అక్షరం న్యూస్:** పేద ప్రజలకు అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థ అయిన ఆర్టీసీ సేవలు గ్రామ గ్రామానికి విస్తరించాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి అన్నారు. కేసముద్రం మండల కేంద్రం నుండి వేములవాడ మరియు భద్రాచలం వెళ్లే నూతన బస్సులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తో కలిసి జెండాఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 50 శాతం ఉన్న మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తుందని,కేసముద్రం మండల ప్రజల అవసరార్థం గతంలో ఉండబడిన బస్సు సర్వీసులను మళ్లీ పునరుద్ధరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కోరిక మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే స్పందించి రెండు బస్సుల సర్వీస్ లను అందజేయడం జరిగిందని తెలిపారు.బస్టాండ్ లో కనీస సౌకర్యాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.కేసముద్రం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం ఎన్నో ఏళ్ల కళ సహకారమైందని తన సోదరుడు కీర్తిశేషులు మాజీ ఎంపీపీ వేం పురుషోత్తం రెడ్డి ని తలుచుకుంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు.తన కోరిక మేరకు మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ మంజూరు చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజుల్లో మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిగా,ఐటిఏ పాలిటెక్నిక్ కాలేజీలు,ఇన్స్టిట్యూషన్కి స్థలాన్ని సేకరిస్తే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి నిధులను కాలేజీని మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ తరగతులు ప్రారంభించాలన్నారు.కేసముద్రం మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా మహబూబాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండాలనే దిశగా మండల కేంద్రానికి పలు రోడ్లు బైపాస్ రోడ్లకై రూ.5.కోట్లు మండల కేంద్రంలో ఫోర్ లైన్,సంటర్ లైటింగ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సకల సదుపాయాలకు,అభివృద్ధి పనులకై 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని,ఆగస్టు 15 లోగా రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.వచ్చే నెల నాటికి ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లను మంజూరు చేస్తామని,10 ఏండ్లలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బంది పడ్డారని తెలిపారు.ఇండ్ల నిర్మాణానికై ఎస్సీ,ఎస్టీలకు రూ .6.లక్షలు ఇతరులకు రూ 5.లక్షలు మంజూరు చేస్తామని,వచ్చే జనవరి ఫిబ్రవరి నాటికి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే త్వరలో రేషన్ కార్డులుఇస్తామని,కేసముద్రం మున్సిపాలిటీగా చేయుటకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు.రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పట్టణ అధ్యక్షుడు రావుల మురళి,పిసిసి సభ్యులు దస్రు నాయక్,మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అలం గణేష్, సిహెచ్ వసంతరావు,వేముల శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి బలు నాయక్,ఎండి తాజోద్దీన్,అయుబ్ ఖన్,కమాల్,నవాజ్,బాదవత్ శంకర్,బాదవత్ సుమన్,బానోత్ నరేష్, శ్రీను,ఆగే చిన్న వెంకన్న,బనిశెట్టి వెంకటేష్,భూలోక్ రెడ్డీ,సమీర్,అభీ, అరుణ్,నూరోద్దీన్,తోట సుధాకర్,శ్రవణ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,కొమరయ్య,కొండా సురేశ్,బెలియ,సట్ల శ్రీనివాస్,కార్యకర్తలు,మండల నాయకులు,జిల్లా నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సహంగా జిల్లా కిడ్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్



**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా జూలై 3 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో పాల్వంచ తెలంగాణ సోషల్ వెల్ఫేరె రెసిడెంటల్ స్కూలు గ్రైండ్ లో జరగుతున్న జిల్లా కిడ్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ ను ప్రిన్సిపల్ డా" కన్నెకంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథి గా విచేసి క్రిడాకారులను పరిచయం చేసుకున్నారు, ఈ సందర్బముగా అయన మాట్లడుతూ పిల్లలకు చిన్న వయసు నుండి క్రీడలపట్ల ఆసక్తి పెరగటానికి ఈ కిడ్స్ అథ్లెటిక్స్ పోటిలు ఉపయోగపడతాయని అన్నారు. జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరేం ప్రశాంత్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారంబించారు. జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ అధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు అథ్లెటిక్ కోచ్ లు జె.నాగరాజు ,డి .మల్లికార్జున రావు ,ప్రసాద ,ఓంకార్ ,కృష్ణ ,చిన్నారావు లు పోటీలను నిర్వహించారు.జిల్లా ఆథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ జిల్లా నలుమూలల నుండి షుమారు 80 మంది అథ్లెట్ల పాల్గున్నరని ,ఇందులో నుండి 15 మంది ని ఈ నెల 7 వ తేదీ హైదరాబాద్ ,గచ్చిబౌలి లోని గోపీచంద్ అకాడమీ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని తెలిపారు.

# రైతు భరోసా కార్యక్రమంపై రైతులతో సమీక్ష...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జులై 3/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు భరోసా కార్యక్రమం పై దమ్మపేట మండలం రైతులు యొక్క సలహాలు, సూచనలు పేర్కొనుటకు మండల పరిధిలోని మల్లారం గ్రామంలోని రైతు వేదిక నందు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు విచ్చేశారు. వీరితోపాటు క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల రైతులు అనేకమంది పాల్గొన్నారు. ఈ సలహాలు, సూచనలు కార్యక్రమంలో దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రైతుబంధును అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక రైతు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ ఈ రైతుబంధు కార్యక్రమం అనేది గత, ప్రస్తుత ప్రభుత్వాల ఎన్నికల జిమ్మిక్కు అని, రైతుబంధు ఇవ్వక ముందు కూడా రైతులు వ్యవసాయం చేశారని, కేవలం ఓట్ల కోసమే రైతులను మభ్య పెట్టే విధంగా ఈ రైతుబంధు అనే కార్యక్రమం తీసుకొచ్చారని, ఏ ఒక్క రైతు కూడా గత ప్రస్తుత ప్రభుత్వాలను తమకు రైతుబంధు కావాలని అడగలేదని, గత ప్రభుత్వం 10000 అంటే, ప్రస్తుత ప్రభుత్వం 15000 అన్నదని అన్నమాట ప్రకారం రైతులందరికీ రైతు భరోసా అందేలా చూడాలని, అంతేకాకుండా నిజమైన రైతులను గుర్తించి, క్షేత్రస్థాయిలో సమీక్షలు జరిపి రైతు భరోసా కార్యక్రమానికి అర్హులుగా తేల్చాలని, రెవెన్యూ పరంగా సర్వే జరిపి నిజాయితీగా వ్యవహరించాలని ఆయన సంబంధిత అధికారులకుసూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాదు,దారా యుగంధర్,కట్టం ఎర్రప్ప, చిన్నంశెట్టి యుగంధర్,ఎల్లిన మురళి, కె వి సత్యనారాయణ, మరియు మండల రైతులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీ కి ఎంపికైన చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

**-బాసర ఐఐఐటీ కి ఎంపికైన ఏ. సవిత, జీ. అక్షిత, ఏ.నవీన**



**చొప్పదండి/ కరీంనగర్,జులై 03 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణములోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్తినులు బాసర ఐఐఐటీ కి ఎంపికైనారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసిన ఎలిగేటి సవిత, గాలిపెల్లి అక్షిత, అనుమండ్ల నవీన లు బాసర లోని ఐఐఐటీ కి ఎంపిక అయినారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్ లో ఉన్నత స్థానం లో స్థిరపడాలని విద్యార్థినులను కోరారు. అలాగే విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లలకి విద్యని భోదించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు.

## అక్షరం కథనానికి స్పందించిన అధికారులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో అక్షరం దినపత్రిక కథనానికి అధికారులు కదిలారు. ప్రమాదపుటంచున విద్యుత్ స్తంభం అనే శీర్షిక బుధవారం ముద్ర పత్రికలో ప్రచురితమైంది. ఈ మేరకు అధికా రులు స్పందించి సత్వరమే నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. పాత స్తంభాన్ని తొలగించి దానిలో మరో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు అక్షరం దినపత్రికలో వచ్చిన కథనం పట్ల అధికారులు స్తంభం ఏర్పాటు చేశారని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పద్మశాలిల అంతా ఐక్యమత్తంగా ఉండి సంఘం అభివృద్ధికి తోడ్పడుదాం



**ఖమ్మం/ తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్)** ఖమ్మం : నేడు జల్లా లక్ష్మీనారాయణ అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆహ్వానాన్ని గౌరవించి వారితో కలిసి నడవాలని నిర్ణయించుకుని అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంతో కలిసి పనిచేస్తానని తెలియజేసారు . ఈ సమావేశంలో శ్రీ కమర్థపు మురళి , శ్రీ జల్లా లక్ష్మీనారాయణ రాష్ట్రంలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటాం అని తెలియజేశారు . ఇట్టి సమావేశంలో ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ బొమ్మ రాజేశ్వర రావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , ఖమ్మం నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి విశ్రాంత సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల్ రావు , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ తదితరులు జల్లా లక్ష్మీనారాయణ ని స్వాగతించారు .

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో వ్యక్తి రిమాండ్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -03(అక్షరం న్యూస్ ):** మైనర్ బాలికకు ప్రేమించిన, పెండ్లి చేసుకుంటా అని మాయమాటలు చెప్పి, కిడ్నాప్ చేసిన గూడూరు గ్రామానికి చెందిన బత్తిని ప్రశాంత్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మైనర్ బాలికలను తెలిసి తెలియని వయసులో ప్రలోభాలకు గురిచేసి మాయమాటలు చెప్పి ఎవరైనా తీసుకువెల్లిన, శారీరకంగా అనుభవించిన, పెళ్లి చేసుకున్న చట్ట ప్రకారం శిక్ష అనుభవిస్తారని, అట్టి కేసులు త్వరితగతిన పూర్తి చేసి శిక్షలు వేస్తారని, ఇలాంటి విషయంలో పిల్లల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ట్రిపుల్ ఐటీకి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -03(అక్షరం న్యూస్ ):** బాసర ట్రిపుల్ ఐటీలో మొదటి సంవత్సరం ప్రవేశా లకు బుధవారం విడుదల చేసిన జాబితాలో ముస్తాబాద్ మండలం లోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశా లల నుంచి పలువురు విద్యా ర్థులు సీట్లు సాధించారు. పాఠశాలల వారీగా ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. నామపూర్ మోడల్ స్కూల్ నుండి 07గురు విద్యార్థులు,అవునూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల నుండి 02రు, జడ్పీ హెచ్ ఎస్ నామపూర్ పాఠశాల నుండి 01రు జడ్పీ హెచ్ ఎస్ బంధనకల్ పాఠశాల నుండి 01రు ఎంపికయ్యారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి భూఖ్య బన్నజీ , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కెసిఆర్ ను కలిసిన మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు



**మహబూబాబాద్/ కేసముద్రం/జులై 3/అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావును కేసము ద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు బుధవారం నాడు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా వారి ఆద్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులపై ముచ్చటిం చారు.అనంతరం కేసీఆర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## సీనన్న దశదిన కర్మలో పాల్గొన్న నేతలు



**మెదక్ బ్యూరో, జులై 03(అక్షరం న్యూస్):** నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఉన్నారు.ఈ సంధర్భంగా అంజనేయులు గౌడ్ మట్లాడుతూ చిన్ననాటి నుండి శ్రీనివాస్ గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యమయ్యారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి,సుహాసిని రెడ్డీ, శేషసాయి రెడ్డీ, నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ సంఘసేవ గ్రహీత గంగాధర్, వెంకట్రాంరెడ్డి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు





**ఖమ్మం/ తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్):**

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము కలిశారు. బుధవారం సత్తుపల్లిలో వనమహోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తొలుత జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో పాటుగా వనం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యువజన నాయకులు

**మహబూబాబాద్/కేసముద్రం/జులై 3/అక్షరం న్యూస్:** కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపురం కాలనీకి చెందిన కొంగరి సునీల్ ఇటీవలే ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందారు.కాగా ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్ బుధవారం నాడు సునీల్ దశదిన కర్మకు హాజరయ్యారు.సునీల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చీ ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటానని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.



# దేశాన్ని అప్పుల ఊబిలో దించిన ప్రధాని మోడీ

**- సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్...**

**ఖమ్మం/తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల కారణంగా దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని. దేశంలో 150 లక్షల కోట్ల రూపాయిల అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని, మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రతి మనిషి పై లక్ష యాభై వేల రూపాయలు ప్రతి ఒక్కరి తలపై అప్పు వేస్తున్నారని ఆరోపించారు. బుధవారం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం అర్బన్ రాజకీయ శిక్షణా తరగతులను శ్రీకాంత్ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు తీవ్రమైన అధిక ధరలు ప్రతి వస్తువుపై జిఎస్టి వేస్తూ రెండు రకాల దోపిడీని ప్రజల నుండి గుంజుకుంటున్నారని. ధరల పెరుగుదల కారణంగా ప్రజల జీవన విధానం క్షీణిస్తుందని 60 శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపంతో ఉన్నారని 80 శాతం మంది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందటం లేదని మరోవైపు కార్పొరేట్ గుత్తా పెట్టుబడుదారుల శక్తుల అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కారుచౌకగా



కట్టబెడుతున్నారని 5 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను అమ్మేశారని మరోవైపు 12 లక్షల కోట్ల రూపాయలను పన్ను రాయితీ ఇచ్చి రద్దు చేశారని ఆరోపించారు ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు మరింతగా చేయవలసిన అవసరం వుంది అని తెలిపారు.గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు . దేశంలో మత ఉన్మాదాన్ని పెంచే పనిలో మోడీ ప్రభుత్వం వుంది అని, రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనల పార్టీ శ్రేణులను భాగస్వాములుగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు ఎస్ కె మీరా సాహెబ్. బత్తిని ఉపేంద్ర మండల కార్యదర్శి అర్బన్ తదితరులు పాల్గొన్నారు.